


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 20-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మరో రెండు రోజులు వర్షాలు

## హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో ఉపరితల ఆవర్తన ద్రోణి, నైరుతిగాలుల ప్రభావంతో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని హెచ్చరించింది. అదే విధంగా కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. సాధారణ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తగ్గుతాయని పేర్కొంది. రాష్ట్రంలో గురువారం వనపర్తి జిల్లాల్లో మిరప రైతు రాములు(27) పిడుగుపాటుకు మృతి చెందగా, వికారాబాద్ జిల్లాలో 300 మేకలు మృత్యువాత పడ్డాయి. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, తదితర ప్రాంతాల్లో మక్క పంట పూర్తిగా నేలకొరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈదురుగాలుల ధాటికి ఇండ్ల పైకప్పులు ఎగిరిపోవడమే కాకుండా, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలోని కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో శుక్రవారం అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖమ్మం జిల్లా వైరాలో 2.51 సెం.మీ, జోగులాంబ -గద్వాల జిల్లా



రాజోలిలో 2.39 సెం.మీ, అయిజాలో 1.34 సెం.మీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్‌లో 1.57 సెం.మీ చొప్పున బుధవారం వర్షపాతం నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది.

# పల్లెల్లో.. ఉగాది సంబరాలు



- నాగలి పట్టిన యువ రైతులు
- పట్టణాలకు ఆదర్శనంగా నిలుస్తున్న పల్లె సంస్కృతి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల గుర్తు. వాటిని సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా పిల్లలకు మన సంప్రదాయాలు తెలియజేయవచ్చు అని గ్రామీణ పల్లెల్లోని యువత రైతులు నాగలి పట్టి పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇదే క్రమంలో మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోని యువ రైతులు నాగలి పట్టి ఉగాది సాంప్రదాయాలను పట్టణ వాసులకు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు. పల్లెల్లో ఉగాది సంబరాలు ప్రకృతితో మమేకమై అత్యంత వైభవంగా జరుగుతాయి. తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి, ఆవుపేడతో అలికి, మామిడి తోరణాలు, రంగురంగుల ముగ్గులతో అలంకరిస్తారు. కొత్త బట్టలు ధరించి, షడ్రుచుల (తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు) ఉగాది పచ్చడిని ప్రత్యేకంగా తయారు చేసి, దేవునికి నైవేద్యంగా సమర్పించి కుటుంబమంతా స్వీకరిస్తారు. వేపపువ్వు, కొత్త చింతపండు, మామిడికాయ ముక్కలు, బెల్లం వంటి వాటితో తయారుచేసే ఈ పచ్చడి, జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుంది. గ్రామాల్లోని దేవాలయాల్లో లేదా రచ్చబండ వద్ద పండితులతో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేస్తారు. రాబోయే సంవత్సరంలో పంటలు, వర్షాలు, గ్రహస్థితుల గురించి తెలుసుకుంటారు. ఈ పండుగ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున, వసంత ఋతువు ఆరంభంలో, ప్రకృతి కొత్త శోభను సంతరించుకున్న సమయంలో వస్తుంది.



# నేటి నుంచి భద్రాచలంలో రాముల వారి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు

భద్రాచలం, మార్చి 19: భద్రాచలంలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆలయంలో గురువారం నుంచి వసంత పక్ష తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా అభిషేకం, ఆరాధన, తిరుమంజన సేవలను ఆలయ అర్చకులు నిర్వహించనున్నారు. ఈ రోజు సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు. స్థానిక తాత గుడి సెంటర్ వద్దనున్న ఆలయంలో భూమి పూజ, వాస్తు పూజ నిర్వహించి ఈ తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. అనంతరం ఉగాది ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు.

# శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

### మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,మార్చి 19, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో గురువారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా భక్తులకు వారి చేతుల మీదుగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పురపా ప్రజలకు నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారు, కౌన్సిలర్ లు ఉడుగు జ్యోతి రమేష్, బత్తుల వాణి విప్లవ్ గౌడ్, గౌడ సంగం అధ్యక్షులు చింతకింది అంజయ్య, గౌడ ప్రధానకార్యదర్శి తొర్పునూరి వెంకటేష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బొంగు జంగయ్య గౌడ్, రామాలయం డైరెక్టర్ వర్కల రవి, సందగళ్ల సతీష్, బోడిగే బాలకృష్ణ, బొంగు రమేష్, చెరుకు లింగస్వామి గౌడ్ , మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,వర్కల కుమార్, ఉడుగు మల్లేష్ గౌడ్, చేవగొని వెంకటేష్ గౌడ్, చెరుకు సత్యనారాయణ, వర్కాల రవి, పాలకూర్ల స్వామి, మారుపాక సైదులు, రాజపేట అశోక్, బొడిగె బాలకృష్ణ గౌడ్ ,చేవగొని రమేష్, ఉడుగు నవీన్, వర్కల రాము, చింతకింది గణేష్, వర్కలా శివ సాయి, నీళ్ల ప్రవీణ్, దబ్బేటి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కో ఆప్షన్ల వైపే అందరూ చూపు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరాయి. ఇక కో ఆప్షన్ స్థానాలు భర్తీ కావాల్సి ఉంది. పలువురు ఆశావహులు కో ఆప్షన్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కొత్త కౌన్సిల్ ఏర్పాట య్యాక 60 రోజుల్లో కోషన్స్ స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే ఒక నెల రోజులు గడిచిపోయింది. మరో నెల రోజుల్లో స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. కౌన్సిల్ మెజార్టీతో కో ఆప్షన్ స్థానాలను భర్తీ చేస్తారు. కానీ అంతిమ నిర్ణయం అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే చేతిలోనే ఉంటుంది. ఆయన నిర్ణయాన్ని కాదని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు సొంత నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితులు ఉంటాయి. ఇక చండూరు మున్సిపాలిటీకి సంబంధించి 10మంది కౌన్సిలర్లు ఉండగా నాలుగు కో ఆప్షన్ స్థానాలను కేటాయించారు. మైనార్టీ కి సంబంధించి రెండు స్థానాలు ఉండగా అందులో ఒక మహిళ ఉండాలి అలాగే 2 జనరల్ స్థానాల్లో ఒకటి మహిళ ఉండాలి.గతంలో ప్రజాప్రతినిధిగా చేసి ఉండాలి అనే నిబంధన ఏమీ లేదు. ఏదేమైనా కోప్షన్ స్థానాల భర్తీ ఎమ్మెల్యే చేతుల్లోనే ఉంటుందని చెప్పవచ్చు. చండూరు కు సంబంధించి పలువురు మైనార్టీ నాయకులు ఇతర ముఖ్య నాయకులు కో ప్షన్ స్థానం పైన ఆశలు పెట్టుకున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. కో ఆప్షన్ అయ్యేందుకు ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఈ కోఆప్షన్ స్థానాలు భర్తీకి సంబంధించి క్రై మిర్రర్ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించనుంది. మరింత తాజా సమాచారం కోసం ఎప్పటికప్పుడు క్రైమ్ మిర్రర్ కథనాలను ఫాలో అవ్వండి.

# పంచాంగ శ్రవణంతో ఉగాది ప్రత్యేకం: నాయకుల శుభాకాంక్షలు



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 19:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ రామచంద్రపురం హనుమాన్ దేవాలయంలో నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి మాజీ ప్రోటం చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రామచంద్రపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పుష్ప నాగేష్ యాదవ్, కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పండితుడు శ్రీకాంత్ పంచాంగ శ్రవణం చేసి, శ్రీ పరాభవ నామ సంవత్సరం విశేషాలను వివరించారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను, ఆయురారోగ్యాలను, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయాలను పాటిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, బలరాం రెడ్డి, బాలరాజ్, చంద్రశేఖర్, మురళీధర్ రెడ్డి, చిగురు శ్రీను, రవి గౌడ్, భాస్కర్, జానీ, దిలీప్ సింగ్, అమరేందర్ రెడ్డి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ లో ఘనంగా పంచాంగ శ్రవణం

**పరిగి (క్రైమ్ మిర్రర్) :**దోమ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో “ఉగాది పండగ“ సందర్బంగా ఘనంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు.. పురోహితులు శేషాద్రి పంతులు శ్రీ పరాభవ నామ సంవత్సరం యొక్క పంచాంగ శ్రవణం చెప్పారు. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాలి రాంచంద్రారెడ్డి, శేషాద్రి పంతులు, డప్పు జంగయ్య, వెంకటయ్య, బిచ్చయ్య, నారాయణ, హన్మంతు, స్థానిక వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# లింగోజిగూడెంలో ఉగాది వేడుకలు



**చౌటుప్పల్, మార్చి 19, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు లింగోజిగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా భక్తులకు ఉగాది పచ్చడిని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉగాది అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, కొత్త ఆశలు, విజయాలు చేకూరాలని కోరారు. పుర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది అందరికీ శుభప్రదంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, ఎర్రగుని లింగస్వామి, పల్లె శివారెడ్డి, బండమీది మల్లేష్, వెంకటేష్, ఎల్లయ్య, సురేష్,దయాకర్, శ్రీకాంత్, బాబు,గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ భక్తులు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం లో ఉగాది పర్వదినాన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఉగాది పండుగ సందర్బంగా గురువారం వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. భగవంతుణ్ణి దర్శనం చేసుకొని ఆలయ పురోహితులు అర్చకులు పోలోజు నరేంద్ర చారి ఆధ్వర్యంలో ఉగాది పండుగ శ్రీ పరాభవ నమ నూతన సంవత్సర పంచాంగం తెలుసుకున్నారు,వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పాడిపంటలు పశువు సంపద పాడిపంటల్లో భగవంతుని ఆశీస్సులు కృప కటాక్షాలు భక్తులపై ఉండాలని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు

### శిల్పారామంలో ఉగాది పండుగ వేడుకలు...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని శిల్పారామం ఆవరణ లో సంపాదకులు, జ్యోతిష్యులు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకర శర్మ చే పంచాంగ పఠనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరాభవ నామ సంవత్సరం లో భారతదేశం కి ఎలా ఉంటుంది, నవనాయక ఫలములు, పుష్కరాలు, ద్వాదశ రాశుల సంవత్సర ఫలితములు గురించి వివరముగా తెలియశారు . డాక్టర్ బిందు అభినయ శిష్య బృందం చే “ఉగాది వైభవం “ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శించారు. అనురాధ, కీర్తన, లక్ష్మి ప్రసన్న, గార్గేయి, యామిని, వైష్ణవి, దీక్షిత, కళ్యాణి, శ్యామల మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# షోరూంల దోపిడీ!

## ఆర్టీఏ ప్రోత్సాహం.. ఏజెంట్ల మాయాజాలం!

### నెలకు రూ.3 కోట్లు వసూళ్లు

వాహనం కొనాలంటే మోస పోవాల్సిందే అన్నట్టుగా అటు షోరూంలు.. ఇటు ఆర్టీఏ అధికారులు సామాన్యులను ఆగం చేస్తున్నారు. వాహన ధర వివరాలను తప్పుడు లెక్కలతో పేపర్‌పై మాయాజాలం చేస్తున్నారు. చివరికి లెక్కకు మించిన డబ్బులు కోల్పోయి జేబులు చిల్లుపెట్టుకోవాల్సిన దుస్థితి సామాన్యులవుతున్నది. గ్రేటర్‌లో కొత్త బండి కొనాలంటే సామాన్యులు బెంబేలెత్తాల్సిన పరిస్థితి ఉంది. షోరూం ధర మినహా మిగిలిన ప్రతీ వసూళ్లలో రెట్టింపు ధరలు వేస్తూ షోరూంలు చేతివాటం చూపిస్తున్నాయి. ఆర్టీఏ కార్యాలయాలు పట్టించుకోకపోవడంతో షోరూంలు వినియోగదారులను బకరాలను చేస్తున్నాయి. ఒకే చార్జీ పేరుతో ఆర్టీఏ.. షోరూంలు డబ్బులు వసూలు చేస్తున్నాయి. ప్రతాప్ అనే వ్యక్తి 125సీసీ స్కూటర్ కొనుగోలు చేశాడు. ఈ స్కూటర్ ధర బేసిక్ రూ. 78,636 ఉంది. ఇందులో వెయ్యి రూపాయలు కస్టమర్‌కు డిస్కౌంట్ ఇచ్చినట్టు చూపించి 77,095 చేశారు. దీనికి సీజీఎస్టీ పేరుతో 9 శాతం అంటే 6,938, మరో ఎస్‌జీఎస్టీ పేరుతో 9 శాతం 6,938 జత చేశారు. .90,972 రూపాయలైంది. స్లాబ్‌ల వారీగా లైఫ్ ట్యాక్స్ ప్రకారం 12 శాతం.. రూ. 10,916 అయింది. బండి ధర రూ. 1,01,888 అవుతుంది. రోడ్డు సెస్‌తో రూ.2వే లతో 1,03,888 అయింది. రిజిస్ట్రేషన్ విషయానికి వస్తే ఆర్టీఏ చార్జీలు అదనంగా హెచ్‌పీఏ ఫీజు రూ. 500, టీఆర్ 150, అప్లికేషన్ ఫీజు రూ.300, స్మార్ట్ కార్డ్ ధర రూ.200, పోస్టల్ చార్జీ రూ.35, రిజిస్ట్రేషన్ సర్వీస్ చార్జీ రూ.470 వసూలు చేశారు. ఇందులో పెనాల్టీ పేరుతో కూడా 115 రూపాయలు అదనంగా వేశారు. దీంతో ఆర్టీఏ చార్జీల పేరుతో రూ.1,770 రూపాయలు వసూలు చేశారు. మొత్తం ధర ఇప్పుడు 105,658 అయింది. ఇప్పటి వరకు అన్నీ పన్నులు చెల్లించినప్పటికీ ఇప్పుడు మరో వసూళ్ల పర్వం షోరూం నిర్వాహకులు మొదలుపెడుతున్నారు. వాహన లైఫ్ ట్యాక్స్ అంటూ రూ.500 నుంచి 2 వేల వరకు అదనంగా లెక్కలు చూపిస్తున్నారు. ఆర్టీఏ చార్జీలు చెల్లించినప్పటికీ అదనంగా వెయ్యి రూపాయలు వసూలు చేశారు. ఈ లెక్కన నెలకు గ్రేటర్‌లో 30 వేల వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతుంటాయి. అంటే వెయ్యి రూపాయల లెక్కన నెలకు షోరూంలు ఆర్టీఏ ఏజెంట్ ఖర్చులు అంటూ రూ. 3 కోట్లు సామాన్యుల నుంచి వసూళ్లు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఆర్టీఏ కమిషనర్ దృష్టికి ఫిర్యాదులు వెళ్లినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. అన్ని ఆర్టీఏ చార్జీలతో డబ్బులు చెల్లించినప్పటికీ షోరూం వాళ్లు అదనంగా ఆర్టీఏ పేరు చెప్పి వెయ్యి రూపాయలు ఎందుకు తీసుకుంటున్నారని అడిగినా స్పందించవారు లేరు. అటు ఆర్టీఏ అధికారుల దృష్టికి రాజు అనే వ్యక్తి తీసుకెళ్లినా మౌనం వహించడం విశేషం. దీనికి తోడు అదనంగా అంటే గోదాం నుంచి బండి షోరూంకి తీసుకువచ్చినందుకు రూ.300లు చార్జీ వేస్తున్నారు. డాక్యుమెంటేషన్, ప్రాసెస్ ఫీజు అంటూ మరో 300లు వసూలు చేస్తున్నారు. యాక్సెసరీస్ పేరుతో రూ.5వేలు బలవంతంగా వసూలు చేస్తున్నారు. యాక్సెసరీస్ అవసరం లేదని చెప్పినప్పటికీ తప్పనిసరి అంటూ వసూలు చేస్తున్నారు. ఆర్టీఏ పెనాల్టీ చార్జీ అంటూ అదనంగా 115 వసూలు చేస్తున్నారు. కొత్త బండికి పెనాల్టీ ఏముంటుందో వారికే తెలియాల్సి ఉందని వాహనదారులు వాపోతున్నారు.

# స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి చరికొండలో పంచర్ షాప్ ప్రారంభం..



**రంగారెడ్డి ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గజ్జ రమేష్ ఏర్పాటు చేసిన నూతన పంచర్ షాప్‌ను సర్పంచ్ అద్దాల మహేందర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ అద్దాల మహేందర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ప్రారంభించే చిన్న వ్యాపారాల ద్వారా కూడా స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపారాలు పెరిగితే స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.గజ్జ రమేష్ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, తన వ్యాపారం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన పంచర్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు, రైతులకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ బలవంత్ రెడ్డి, జర్నలిస్ట్ గోసుల వెంకటేష్ యాదవ్, యాతం వెంకటయ్య, సీత జంగయ్య, గుండం రాములు, హరిచంద్ర, లింగం, రాఘవేందర్, వార్డ్ మెంబర్ కరుణాకర్ మహేష్ అరవింద్, అనిల్ చారీ గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని రమేష్‌కు అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టు మిత్రులు, వారి కుటుంబ సభ్యులందరికీ ఉగాది శుభాకాంక్షలు.

■ రిలే నిరాహారదీక్ష 4వ రోజు




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు సీనియర్ జర్నలిస్టులకు, మిగతా జర్నలిస్ట్ మిత్రులకు నమస్కారం... ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గత 4 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్నాను. జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు మరియు స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఐకమత్యంతో కలిసి వచ్చి.. కేటాయించబడిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను సొసైటీ సభ్యత్వం కలిగిన 320మంది జర్నలిస్టులకు సాధించాలనే ఒక దృఢ సంకల్పంతోనే ఈ నిరాహార దీక్ష ప్రారంభించాను. నేటికీ నా దీక్ష ప్రారంభమై నాలుగవ రోజు కావస్తున్న స్పందించకపోవడం బాధాకరం. ఇది నా ఒక్కడి ఇంటి సమస్య కాదు 320 మంది జర్నలిస్టు కుటుంబాల సమస్య. ఇంకెంత కాలం కాలయాపన చేస్తారు. దయచేసి కలిసి ఒక ప్రణాళికను విడుదల చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపండి. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నా.. సమస్య మనది. గౌరవ మంత్రులు అనేకమార్లు మీరు కలిసి రండి మీకు ఇచ్చే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. అభయమిచ్చారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించేందుకు ఐక్యం కండి. ఇండ్ల స్థలాలు ఇప్పించండి. జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని జర్నలిస్టుల కుటుంబాలకు ఈ ఉగాది పండుగ సందర్భంగా హామీ ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తారని విజ్ఞప్తి చేస్తున్నా. గతంలో మీ పిలుపుమేరకు యూనియన్ కార్యక్రమాలలో భాగస్వాములై ప్రతి జర్నలిస్ట్ సంవత్సరాలుగా పని చేస్తూనే ఉన్నాం. యూనియన్లలో ఉన్న కొంతమంది నాయకుల వల్ల జర్నలిస్టు కుటుంబాల మీద దుమ్ము పోయకండి. మీరు ఐక్యమై వచ్చేంతవరకు నా దీక్షను కొనసాగిస్తా... అవసరమైతే మీ ఐక్యమత్యం కోసం రిలే నిరాహారదీక్ష ఈనెల 31, అటు తరువాత ఆమరణ నిరాహారదీక్ష చేయటానికైనా నేను సిద్ధం.

**-వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి....**

ఖమ్మం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవనీయులు తుమ్మల నాగేశ్వరరావు గారికి చేతులెత్తి నమస్కరిస్తున్న... జర్నలిస్టుల ఇండ్ల సమస్య మీద మీరు గతంలో హామీ ఇచ్చి ఉన్నారు. దయచేసి రెండున్నర దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న మా జర్నలిస్టుల కుటుంబాల పరిస్థితిని గమనించి ఇంటి స్థల సమస్యకు పరిష్కారం చూపి న్యాయం చేస్తారని ప్రార్థిస్తున్న.

**-సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి...**


సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు (మా శ్రీనన్న).. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్న.. మీరు కూడా జర్నలిస్టుల పట్ల అనేకమార్లు అన్నం పెట్టి మరి హామీ ఇచ్చారు. మీ మంత్రిగా ఇండ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది అని మీరు పలికిన మాటలు ఇప్పటికీ గుర్తుకున్నాయి. మా ఇళ్ల స్థలాల సమస్యను తమరు అర్థం చేసుకొని మా సమస్యకు పరిష్కారం చూపగలరని ప్రార్థిస్తున్న..

**-గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారికి..**

తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఎంతోమందికి మేలు చేస్తున్న మీరు మా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను గతంలో మీ దృష్టికి తీసుకొచ్చాం.. మీరు హామీ కూడా ఇచ్చారు. మా సమస్యను అర్థం చేసుకొని రెండున్నర దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వందల మంది జర్నలిస్ట్ కుటుంబాల జీవితాలకు గూడు ఏర్పాటు చేసే విధంగా నిర్ణయం తీసుకుంటారని మనస్ఫూర్తిగా మిమ్ములను వేడుకుంటున్నాను.

# చండూరులో విధి నిర్వహణ ఎంతో సంతృప్తికరంగా ఉంది

■ అందరి సహకారంతో విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేశాం ■ కమిషనర్ ఎల్. మల్లేశం



**చండూరు,క్రైమ్ మిర్రర్:** ఎనిమిది నెలలుగా ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తుండడం చాలా సంతృప్తికరంగా ఉందని....మీడియా, అధికారులు, సిబ్బంది సహకారంతో ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశామని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం అన్నారు. ఆయన క్రైమ్ మిర్రర్ నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కొత్త కౌన్సిల్ తో తాను సమన్వయం అవుతూ ఎమ్మెల్యే గారి సహకారంతో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. 15 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరో 15 రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి అన్నారు. ఇప్పటికే చౌరస్తాలో ఆస్పిరేషన్ టాయిలెట్స్ కు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. పెండింగ్లో ఉన్న మున్సిపల్ భవనాన్ని పూర్తి చేయడంతో పాటు చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని తలపెట్టినట్లు వెల్లడించారు. చౌరస్తాలో బస్ షెల్టర్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే తన తల్లి గారు సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద నిర్మించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు గాని ఇతర నిర్మాణాలు గానీ చేపట్టదలచిన వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని లేకపోతే భవిష్యత్తు లో తగిన పరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు.

## కో -ఆప్షన్ రేసులో లతీఫ్ పాష



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపల్ కో-ఆప్షన్ రేసులో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు ఎస్. కె లతీఫ్ పాషా ముందంజలో ఉన్నట్లుగా తెలుస్తోంది. విద్యావేత్త అయిన లతీఫ్ పాష గతంలో బిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా పని చేశారు.అలాగే తెలంగాణ జాగృతి మునుగోడు కన్వీనర్ గా కూడా పనిచేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. చండూరు కాంగ్రెస్ ముఖ్య నేత మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్నకు ప్రధాన అనుచరుగా ఉన్న లతీఫ్ పాష ఇటీవల ఆయన వింటే కాంగ్రెస్లో చేరారు. జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఏడో వార్డులో కోడి సుష్మ గెలుపులో కూడా ప్రధానంగా వ్యవహరించినట్లు చెప్పుకోవచ్చు. గత ఎన్నికల్లో ఒకటో వార్డు అలాగే ఏడో వార్డులో తన అనుకున్న వారి గెలుపు కోసం కీలకంగా వ్యవహరించారు. రాజకీయంగా కావచ్చు సామాజికంగా కావచ్చు ఎలాంటి ఆరోపణలు గానీ మైనస్ లు గాని లేకుండా చాలా క్లీన్ గా ఉన్నారు. లతీఫ్ కు కో ఆప్షన్ ఇచ్చేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైనట్లుగా విశ్వసనీయ సమాచారం. ఏ విధంగా చూసిన కో ఆప్షన్ కు తాను అన్ని విధాల అర్హునిగా ఉన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మార్చి 19, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో చింతల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు చింతల ప్రభాకర్ రెడ్డి శ్వేత ల సౌజన్యంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ నందు చలివేంద్రమును గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో చింతల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు చింతల ప్రభాకర్ రెడ్డి శ్వేత లు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. వేసవి తీవ్రత ఉన్నందున చల్లని మంచినీరు, అందించడం ద్వారా బాటసారులు ఎంతో ఉపశమనం పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,కౌన్సిలర్ పాక చిరంజీవి, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, లయన్స్ క్లబ్ సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# గోదావరి ప్రాంతాల్లో తునికి పండ్ల జాతర..!!

- సహజసిద్ధమైన అడవి తల్లి ప్రసాదం
- అరుదైన పండ్లు ఆరోగ్యానికి మేలు
- గుండె జబ్బులు రాకుండా నివారించే అరణ్య ఔషాదం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తునికి పండు అనగానే 'అలాంటి ఫలం కూడా ఉంటుందా?!' అని ఆశ్చర్యపోయేవారు ఎందరో! కానీ, ఒకసారి దీని రుచి చూస్తే.. మళ్లీ మళ్లీ కావాలని కోరుకుంటాం. అలాగని ఎప్పుడు పడితే అప్పుడు ఈ పండు దొరకదు. వేసవిలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఎన్నో ఔషధ గుణాలను తనలో ఇముడ్చుకున్న తునికి పండ్లు మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే దొరుకుతాయి. వేసవి వచ్చిందంటే చాలు జయశంకర్ జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో తునికి పండ్ల కోలాహలం మొదలవుతుంది. తునికి పండును హిందీలో అమర్ఫల్గా పిలుస్తారు. ఇదెంతటి ఘనమైన మేలు చేస్తుందో పేరులోనే తెలుస్తుంది. ఆరోగ్యాన్ని ప్రసాదించి, ఆయువు పెంచే పండు కావడంతోనే దీనికి అమర్ఫల్ అన్న పేరు వచ్చిందని చెబుతారు. అడవి సపోటాగా పిలుచుకునే ఈ పండు పైభాగం గట్టిగా ఉంటుంది. లోపల గుజ్జు చాలా నాజూగ్గా ఉంటుంది. అందులోనే గింజలూ ఉంటాయి. తునికి పండు గుజ్జు కొంత తీపి, కొంత వగరు కలగలిసి ప్రత్యేకంగా ఉంటుంది. ఆదిలాబాద్ ఏజెన్సీలో తునికి పండ్లు విస్తారంగా కాస్తాయి. వీటి సేకరణ పద్ధతి కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఉదయం ఆరు గంటల లోపే గిరిజనులు అడవిలోకి వెళ్లి తునికి పండ్లు సేకరిస్తారు. అలా దొరికిన వాటిని స్థానికంగా విక్రయిస్తారు. తునికి పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగానూ, ప్రొటీన్లు ఎక్కువగానూ ఉంటాయి. శరీరానికి కావాల్సిన ఖనిజ లవణాలు, ఫైబర్ కూడా వీటి ద్వారా లభిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచే పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ ఎ, సి, సమృద్ధిగా ఉంటాయి. అలాగే తునికి పండ్లు తీసుకుంటే చర్మ సౌందర్యం పెరుగుతుందట! చర్మంపై ముడతలు తగ్గుముఖం పట్టించడంతోపాటు, స్కిన్టోన్ను మెరుగుపరిచే లక్షణం వీటిలో ఉంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు తునికి పండ్లు గొప్ప వరం అని నిపుణుల మాట.

# కాంగ్రెస్ పై బురద చల్లుతున్న బిజెపి నాయకులారా ఖబర్దార్



చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను కాంగ్రెస్ పార్టీపై రుద్దుతున్న బిజెపి నాయకులారా ఖబర్దార్ అంటూ చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు హెచ్చరించారు.ఆయన చండూరులో గురువారం స్థానిక నాయకులతో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడారు.రిమాండ్ కు పంపబడ్డ 16 మందిలో 12 మంది బిఆర్ఎస్ నాయకులు ఉండగా కేవలం నలుగురు మాత్రమే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారన్నారు. చండూరులో బిఆర్ఎస్- బిజెపి నాయకులకు అక్రమ సంబంధం ఉండడంతో బిఆర్ఎస్ ను నిందించకుండా కేవలం కావాలనే కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లుతూ కాంగ్రెస్ గుండాలంటూ మాట్లాడుతున్నారు అన్నారు. కావాలనే కోమటిరెడ్డి బ్రదర్స్ కోడి బ్రదర్స్ పైన నిందలు మోపుతూ పిచ్చలవిడిగా మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో 12 విడతల్లో 1970 మందికి కంటి ఆపరేషన్ చేయించారని అందులో 400 కుటుంబాలకు పైగా బిజెపి కుటుంబాలే ఉన్నాయన్నారు. బిజెపి నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులు అన్నారు. డాక్టర్ జి.మనోహర్ రెడ్డి,నాగ వర్షిత్ రెడ్డి కూడా వస్తే వారికి కూడా కంటి ఆపరేషన్ చేయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. చండూరులో ఉండే ప్రశాంత వాతావరణన్ని బిజెపి నాయకులు చెడగొడుతున్నారని బిజెపి నాయకులు రెచ్చగొడితే సహించేది లేదని త్వరలోనే అన్ని పార్టీల నాయకులను కూర్చోబెట్టి తిరిగి చండూరులో ప్రశాంత వాతావరణ నెలకొలుపుతామన్నారు.

### డాక్టర్ జి.మనోహర్ రెడ్డి బిజెపికి పట్టిన దరిద్రం: మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు

డాక్టర్ జి మనోహర్ రెడ్డి నియోజకవర్గ బిజెపికి పట్టిన దరిద్రమని మాజీ సర్పంచి కోడిగిరిబాబు విమర్శించారు. ఆయనకు ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు.బిజెపి నుంచి పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు అంచులకు వచ్చారు అని గుర్తు చేశారు.గొడవకు కారణమైన దోటి కిరణ్ ఓ ఇసుక వ్యాపారి అని తుమ్మలపల్లి లో జరిగిన చిల్లర పంచాయతీని గొడవలు దాకా తీసుకువచ్చి పార్టీలకు రుద్దాదని అన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి గొడవలో లేని వారిని కూడా రిమాండ్ పంపించారని తెలిపారు. ఎదుటి వర్గానికి కూడా దెబ్బలు తగిలాయని కానీ పోలీసులు వారి ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు.దళితుడి పైన దాడి జరిగితే కనీసం పోలీసులు పిటిషన్ కూడా తీసుకోలేదు అన్నారు.

**ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరగకపోతే త్వరలోనే చండూరు బంద్ కు పిలుపునిస్తామన్నారు.**

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కటకం రమేష్, వాసు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, భీమనపల్లి శేఖర్,ఐయితరాజు మల్లేష్,బ్రహ్మం, డీలర్ వెంకన్న ఇరి వెంకటేశం, గజ్జల కృష్ణారెడ్డి,లతీఫ్ ఖలీల్,జన్ను, వెంకన్న, దశరథ,ఐమద్, నాగరాజు,పందుల సత్యం,రవి,బోడ వెంకటేశం, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డ్రైవర్ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



**చౌటుప్పల్,మార్చి19, క్రైమ్ మిర్రర్ :** ఆర్టీసీ సంస్థలో డ్రైవర్ గా పనిచేస్తూ ఉత్తమ డ్రైవర్ గా అవార్డు అందుకున్న భీమనపల్లి రామచంద్రం మీనా దంపతులను గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సుక్క సుదర్శన్ ఆధ్వర్యంలో డి సంతోష్ కవిత, తేజేశ్వర్, ఐశ్వర్య, బ్రాహ్మణి లు సహకారంతో అందించిన నూతన వస్త్రాలను డ్రైవర్ రామచంద్రం మీనా దంపతులకు అందజేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, నకరికంటి సతీష్, శంకర్, మల్లేష్,రాజేష్ చారి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## లక్కారం ప్రసన్నాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చౌటుప్పల్,మార్చి 19, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పర్వదినంను పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉగాది పచ్చడి భక్షాలు, పులిహోర,తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం బ్రాహ్మణోత్తములచే పంచాంగ శ్రవణమును నిర్వహించారు. ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు కార్యక్రమంను నిర్వహించారు. కానుకల ద్వారా మొత్తము 33,395 రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య,కమిటీ అధ్యక్షులు కానుగు శేఖర్, గౌరవ సలహాదారులు పాశం సంజయ్ బాబు, దేవాలయ ధర్మకర్తలు పాశం రఘుపతి, లందగిరి భీమయ్య, ఆకుల ధర్మయ్య, లందగిరి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మల్లేశం, ఉపాధ్యక్షులు కుడుముల బసవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్నెం శంకర్, మాజీ సర్పంచ్ కానుగు యాదమ్మ బాలరాజు, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, పురోహితులు రాచకొండ భాస్కరాచారి, కమిటీ సభ్యులు లందగిరి అరుణ్ కుమార్, కానుగు ప్రవీణ్, కానుగు శంకర్,లందగిరి సాయికుమార్, పర్సనబోయిన నరేష్, పెద్దిరెడ్డి శ్రీనువాస్, పాశం లింగస్వామి, కానుగు సతీష్,లందగిరి వినయ్ కుమార్,గ్రామ పెద్దలు, భక్తులు గడగోటి మల్లేశం, గుండెబోయిన నరసింహ్మా, పాశం కృష్ణయ్య, గుండెబోయిన ఐలయ్య, భీమనగొని శ్రీను, సున్నపు మన్నెంకొండ, లందగిరి యాదయ్య,బత్తుల సత్తయ్య, పాశం లక్ష్మయ్య, నారగోని అంజయ్య, భక్తులు పాల్గొన్నారు.



## మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోని పోరాడాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు**



**భువనగిరి, మార్చి 14(క్రైమ్ మిర్రర్):** నైజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా, దోపిడికి , దోర తనానికి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎదురునిలిచి పోరాడిన నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారిమని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాటి దొరల ఆగడాలను అరికట్టాలని మహిళా లోకాన్ని చైతన్యం చేస్తూ బందూక్ పట్టి పోరాడిన గొప్ప వీరనారి మల్లు స్వరాజ్యం గారి పోరాట స్ఫూర్తిని, వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ యండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్, భువనగిరిలో అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల చేసి ఘనమైన నివాళు లు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ గతంలో నైజాం రజాకార్లు, దొరలు పరిపాలించిన విధంగా దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయని అన్నారు. అవి పేద ప్రజల సంక్షేమం మరచి దేశ వ్యాప్తంగా మతోన్మాద బావ జాలాన్ని పెంచి పోషిస్తు ప్రజల మధ్యన విభజన తెస్తుందని విమర్శించారు. అదేవిధంగా అమెరికా చేస్తున్న యుద్ధం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే విధంగా ఉందని దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, విబి జి రామ్ జి చట్టాన్ని వ్యతిరేకంగా , విద్యుత్ సమరన బిల్లు, విత్తన చట్టానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, చిన్నయ్య, ప్రభాకర్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవించాలి: ఎమ్మెల్యే కోవా లక్ష్మి



**రామకృష్ణాపూర్, మార్చి 19: (క్రైమ్ మిర్రర్) :** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు షరతులతో కూడిన బెయిల్ పొందిన కొమురంభీం (ఆసిఫాబాద్) ఎమ్మెల్యే కోవా లక్ష్మి గురువారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరై సంతకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ అధికార పార్టీ ఎన్నికలను అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకుండా ప్రజా తీర్పును గౌరవించాలని కోరారు. మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు 14 మంది కౌన్సిలర్ల బలం ఉందని, సిపిఐ మద్దతుతో పూర్తి మెజారిటీ తమకేనని తెలిపారు. మెజారిటీ లేని వారు అధికారాన్ని ఆశించడం తగదని విమర్శించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజా తీర్పును గౌరవించి ఎన్నికలు జరగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని, కౌన్సిలర్లను అడ్డుకోవడం, కేసులు నమోదు చేయడం వంటి చర్యలు చేపట్టారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సహా పలువురిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు ఎన్నికలు వాయిదా పడిన నేపథ్యంలో, హైకోర్టు సూచించిన గడువులోగా ఎన్నికలు నిర్వహించాలని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి మెజారిటీ ఉన్న వారికే పదవులు దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్ ,పోగుల మల్లయ్య, అనిల్ ,రేవల్లి ఓదేలు, జీలకర్ర మహేష్, యువ నాయకులు లక్ష్మీకాంత్,పిల్లి సతీష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్, మార్చి 19, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో తెలుగు నూతన సంవత్సరం ఉగాది పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం దేవాలయ ప్రధాన పౌరోహితులు సంతోష్ కుమార్ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చౌటుప్పల్ పురపాలిక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ వారి చేతుల మీదుగా భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చౌటుప్పల పుర ప్రజలు ఈ నూతన సంవత్సరం సుఖశాంతులతో ఉండాలని పుర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు, శాంతి, అష్టైశ్వర్యాలు, సామరస్యం,ఆనందం నింపాలని, ఈ ఏడాది అందరికీ శుభప్రదంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్ బాలాజీ దేవాలయం ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, సహాయ కార్యదర్శి ఉష్కాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆరుట్ల లింగస్వామి, బత్తుల శ్రీశైలం , అన్నెమోని గోవిందరాజు, కాసుల వెంకటేష్, నల్ల గణేష్ కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,గంగిరెడ్డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అల్లేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కి బియ్యం బస్తాల పంపిణీ..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక నాయకుడు అల్లేపల్లి రామప్రభు జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు.పండుగ పూట కూడా నగరాన్ని శుభ్రంగా ఉంచుతూ, తాము పండుగకు దూరంగా ఉండి ప్రజలకి సేవలందిస్తున్న కార్మికుల కృషి వెలకట్టలేనిదని రామప్రభు ఈ సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. కార్మికుల ముఖాల్లో చిరునవ్వు నింపడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంది. కాలనీ వాసులు ఏ ర్ పి టీం సభ్యులు కుటుంబ సభ్యులు, నాయకులు కలిసి కార్మికులకు సాదరంగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ పూట వారికి తమ సంఘీభావాన్ని చాటుకున్నారు.

## కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ ఉగాది శుభాకాంక్షలు..

చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కె.టి.ఆర్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజానీకానికి శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలను తెలిపిన ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్ష బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది సందర్భంగా కేటీఆర్ ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్ కు కేటీఆర్ సైతం విష్ చేశారు. అలాగే కండువాను కప్పి తన అభిమానాన్ని చాటారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలు సైతం కొద్ది సేపు చర్చకు వచ్చినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. అనంతరం ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలపడంతో పాటు ప్రతి కుటుంబం సుఖశాంతులతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఉగాది కొత్త ఆరంభాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.

## పాదచారులకు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు బి.కే ఎన్క్లేవ్ కాలనీలో చలివేంద్రం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవసరమైన ప్రతిచోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరినబీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సూచన మేరకు గురువారంరోజు తెలుగు నూతన సంవత్సరం, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ జన్మదినోత్సవం సందర్భంగా మక్తా మహబూబ్ పేట్ డివిజన్, బి. కే ఎన్క్లేవ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల రోడ్లపై నడిచి తిరిగే పాదచారులు, ట్రాఫిక్ జామ్ లలో వాహన దారులు తాగడానికి సరైన మంచినీరు అందుబాటులో లేకపోవడం వలన చాలా మంది అనేక ఇబ్బందులు పడుతుంటారు, వేసవి కాలంలో నీటి సరిగా తాగకపోతే మన శరీరం డీహైడ్రేషన్ అయ్యి వడదెబ్బ తగిలే అవకాశం ఉంది, చలివేంద్రం ఏర్పాటు చిన్న సేవా కార్యక్రమమే కావచ్చు మనల్ని చూసి ఇంకా కొంత మంది వారి వారి కాలనీలలో,బస్తీలలో



ఏర్పాటు చేస్తే మన వల్ల ఇంకొంత మంది పాదచారులకు మంచినీరు దొరుకుతుంది ,మనం చేసే చిన్న చిన్న సహాయాలు సమాజం మీద పెద్ద ప్రభావం ఉంటుందన్నారు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వీలైన వాళ్ళ పాదచారుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని దీని వల్ల కొంతమందికైన దాహం తీరుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, శివారెడ్డి, శ్రీనివాస్, రాజేష్ గౌడ్, మాణిక్ రావు,బాబు, రాము,శ్రీధర్, మల్లేష్, మన్యం, గణేష్ చారి, సీతారామరాజు, వీరు యాదవ్, కృష్ణ, పద్మ,రెడ్డమ్మ,విజయేందర్,నవీన్ యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో దళిత వర్గాల ఉద్యోగులకు ప్రమోషన్లు తక్షణమే ఇవ్వాలని నూతన ఎండోమెంట్ డైరెక్టర్ ఎం. హనుమంతు రావుని కలసిన దళిత సంఘాల ప్రతినిధులు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో నెలకొన్న ప్రాముఖ్యత గల దేవస్థానం అయిన శ్రీలక్ష్మీ నర్సింహ్మా స్వామి వారి దేవస్థానంలో గత కొన్ని నెలలుగా దళిత వర్గాల ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వడం లేదని ఇతర సామాజిక వర్గాలకు సంబంధించిన ప్రమోషన్ల ఆర్డర్ లు మాత్రం ఇస్తున్నారని ఈ అంశంపై విచారణ జరిపి దళిత వర్గాల ఉద్యోగులకు ప్రమోషన్లు ఇప్పించాలని కోరుతు తెలంగాణ దేవాదాయ ధర్మాధాయ శాఖ డైరెక్టర్ ఎం హనుమంతు రావుని దళిత సంఘాల ప్రతినిధులు కలసి విజ్ఞప్తి చేయడం జరిగింది. యాదగిరిగుట్ట దేవస్థానంలో దళిత వర్గాల ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డైరెక్టర్ ఉన్నత అధికారిగా భాధ్యతలు స్వీకరించిన హనుమంతు రావుని శాలువతో సన్మానించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి వారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర




నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,జర్నలిస్ట్ సంఘం నాయకులు వినియోగదారుల ఫోరమ్ నాయకులు ఎలిమినేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరాభవ నామ ఉగాది పండుగ సందర్భంగా ఇంటి పైన కాషాయ జెండా ఎగుర వేసిన ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం మరియు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ఉగాది పండుగ రోజు సందర్భంగా మాట్లాడుతూ ప్రతి హిందువు తమ తమ ఇంటిపైన కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు. ఉగాది పండుగ రోజును పురస్కరించుకుని ఇంటిపైన కాషాయ ధ్వజాన్ని ఎగరవేయడం హిందువుల యొక్క ఆనవాయితీ అని ఉగాదిరోజున శాలివాహనుడు శకునులను ఓడించి వారిని పూర్తిగా హిందూ సమాజంలో అంతర్భాగం అయ్యే విధంగా చేసిన సందర్భంగా శాలివాహన శకం ఉగాది రోజే ప్రారంభమైంది కాబట్టి విజయానికి గుర్తుగా, పరాక్రమానికి ప్రతీకగా,ప్రతి ఇంటిపైన కాషాయ ధ్వజాన్ని ఎగురవేయడం హిందువుల యొక్క ఆచారం. ఈ కార్యక్రమంలో మజ్జిగ రాంబాబు, సామ శ్రీనివాస్ రెడ్డి,గవ్వల లక్ష్మణ్,లోడి మహేష్ గౌడ్,లోడీ నిఖిల్ గౌడ్,పంజాల



వివేకానంద, కోరే గణేష్,లోడి మణికంఠ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్,కొమ్మరాజుల ఉదయ్,మోటే సాయి,చేపూరి సాయి సోమేశ్వర్,గవ్వల మహేష్,కోరే దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పేద 120 ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల వారు పండుగ రోజు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వారి కుటుంబాలకు తోఫా అందించడం జరిగింది అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఏ వర్గాల వారికైనా ఆపద వస్తే వారి వెన్నంటే ఉంటూ ఆ బాధను వారి భుజాలపై మోస్తూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు తెలిపారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు వారి సొంత నిధులతో ఈ రంజాన్ తోఫాను అందిస్తున్నామని తెలుపుతూ గతంలో బిఆర్ఎస్ హయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టే వారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ తోఫా గ్రామంలో ఒక్కరికి కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ తోఫా అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి కనిపించే ముస్లింలు రంజాన్ తోఫా అందించడానికి కనిపించరా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో గల ముస్లిం మహిళ ఆమె భర్త చనిపోయిన తర్వాత తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదని గమనించి వారికి సొంత నిధులతో దాదాపు లక్ష రూపాయలతో ఒక గృహాన్ని నిర్మించి రంజాన్ రోజు గృహప్రవేశం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. గ్రామంలో ముస్లిం సోదరులకే కాకుండా హిందువులు అయినా ఇతర ఏ వర్గాల ప్రజలకైన ఎటువంటి సహాయానికైనా వారు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు మాజీ వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ముస్లిం నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ జీవితానికి భరోసా...!!









**ఆరోగ్య బీమా ప్రతి కుటుంబానికి శ్రీరామరక్ష..**

**స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఆరోగ్య భీమా ప్రతి కుటుంబానికి శ్రీరామరక్ష అని, హెల్త్ ఇన్సూరెన్స్ అందరికీ భరోసా ఇస్తుందని, ఆర్థికపరంగా అప్పుల పాలు కాకుండా చేస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట సమీపంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.... హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ప్రతి ఒక్కరూ వారి కుటుంబ ఆర్థిక రక్షణ కోసం తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కుటుంబానికి ఉందన్నారు. ప్రమాదాలు లేదా తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు హెల్త్ కార్డు ఉన్న కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందనీ అన్నారు. ప్రస్తుతం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు అందిస్తున్న పాలసీలో ఆధునిక చికిత్సలకు మొత్తం పూర్తిస్థాయిలో వాడుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా నూతనంగా వివాహం చేసుకున్న వారికి డెలివరీ ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనారోగ్యం, ప్రమాదం ప్రతి ఒక్క మనిషి జీవితంలో సర్వసాధారణం అని అందుకే ఆరోగ్య భీమా అందరికీ అందుబాటులో కుటుంబ మొత్తానికి సౌకర్యాన్ని కలిగిస్తుందని చెప్పారు. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ సేల్స్ మేనేజర్ రాజు రెడ్డి, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ బొల్లమోని రమేష్ , సీనియర్ అడ్వైజర్ రవికుమార్ , సిబ్బంది కార్తీక్, మానస, సంధ్య, వారి కుటుంబ సభ్యులు, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సేల్స్ ఆఫీసర్స్, పలువురు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు కౌన్సిలర్ శరవంద, మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ,లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, జయప్రకాష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఈద్ క తోఫా పంపిణీ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో గురువారం రోజు గ్రామ సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్,గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన (ఈద్ క తొఫా)ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులను ఉగాది సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు పార్టీ పట్టణ అధ్యక్షులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గురువారం రోజు కాంగ్రెసు పార్టీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్ మరియు ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ఉగాది పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు అసెంబ్లీ శాసన సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

## శ్రీబీరప్ప కామరాతి మహంకాళి ఆలయంలలో ఉగాది పండుగను జరుపుకున్న మల్లాపురం కురుమ సంఘం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ పరభావ నామ నూతన తెలుగు సంవత్సరము ఉగాది పండుగ సందర్భంగా శ్రీ బీరప్ప కామరాతి, మహంకాళి ఆలయములలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పండుగను జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల మోటే లాస్య మాణిక్యాలతో ఒగ్గు కళాకారులతో పెద్ద కురుమ కర్రె సత్తయ్య కురుమ, కర్రె పుల్లోల మల్లేష్ , సారాజి బాలరాజ్ యాదవ్ ,వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, ఒగ్గు కృష్ణ,మరియు కర్రే నాగరాజు ,మోటె రమేష్, కర్రె శివకుమార్ కర్రె మధు పండు మోటే శ్రీశైలం, కర్రె పుల్లోల ఎల్లయ్య, శ్రీను,ఒగ్గు కళాకారులు ఒగ్గు లింగం ,రాజు గౌడ కరుణాకర్ మోటే శేఖర్ , ఒగ్గు శ్రీకాంత్, ఉపేందర్, కర్రె లింగం స్వామి, కర్రె చింటూ, కర్రె మధు, కురుమ సంఘం సభ్యులు పాల్గొని ఉగాది పండుగను పచ్చడి నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగినది. మల్లాపురం కురుమ సంఘం ఐక్యతగా ప్రతి ఉగాది పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆ భగవంతుని కృప కటాక్షం ఈ సంవత్సరం మొత్తం సుఖ సంతోషాలతో ప్రజలంతా ఉండాలని కోరుకుంటున్నామనీ అన్నారు.

